## క్లుప్తంగా

### భారతరత్న ప్రకటించడం హర్షణీయం



**పరకాల :** బిహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూర్ ఠాగూర్ నాయికి భారతరత్న ప్రకటించడంపై నాయీబ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక బస్టాండ్ కూడలిలో దేశ ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి మాట్లాడారు. దేశాభివృద్ధిలో ప్రధాని నరేంద్రమోదీ సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు తూముల రఘువీర్, పరకాల మండల ప్రధాన కార్యదర్శి తూముల రాజు, మండల ఉపాధ్యక్షుడు మురహరి లింగయ్య, తూముల అరవిందు, వినయ్, కందికొండ రాజు, కార్తీక్, రాంనర్సయ్య, రవి, సమ్మయ్య పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక



**వేలేరు :** రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు మల్లికుదుర్ల జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు అక్షయ, సౌమ్య ఎంపికైనట్లు హెచ్ఎం జయసాగర్ గురువారం ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయి బాలికల విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. మెదక్ జిల్లా తూప్రాన్‌లో జరిగే పోటీల్లో ఇరువురు పాల్గొననున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పీఈటీ సుమలత, ఉపాధ్యాయులు అభినందించారు.

### ఎంపీ టికెట్ కేటాయించండి

**పరకాల :** కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ టికెట్ తనకు కేటాయించాలని సీనియర్ న్యాయవాది ఒంటేరు రాజమౌళి ఏఐసీసీ జనరల్ సెక్రటరీ దీప్‌దాస్ మున్షికి వినతిపత్రం అందజేశారు. 1984 నుంచి యువజన కాంగ్రెస్ కార్యకర్తగా, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సాధన కోసం ఢిల్లీ పార్లమెంటును దిగ్బంధించిన ఉద్యమకారుల లో ఒకడిగా తనకు పేరుందన్నారు. తనకు వరంగల్ ఎంపీ టికెట్ స్థానాన్ని కేటాయించాలని ఈ సందర్భంగా కోరారు.

### నేత్రదానం

**కాశిబుగ్గ:** నగరంలోని రాంకీకి చెందిన వృద్ధురాలు యెలిశాల లక్ష్మి (87) గురువారం మృతి చెందారు. ఈక్రమంలో మృతురాలి నేత్రాలను దానం చేసేందుకు ఆమె కుమారుడు యెలిశాల ఆనంద్‌బాబు, కుటుంబ సభ్యులు అంగీకరించడంతో ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి టెక్నీషియన్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ మరణాంతరం నేత్రాలను దానం చేసి అంధులకు చూపును ప్రసాదించాలని కోరారు.

### రోడ్డు పనులు ప్రారంభం

**హసన్‌పర్తి:** 55వ డివిజన్ భీమారంలో రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. 'కంకరతో కష్టాలు' అనే కథనం సాక్షి దినపత్రికలో ఇటీవల ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎనిమిది నెలల క్రితం రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి, నాలుగు నెలల తర్వాత నిలిపివేశారు. కంకర, డస్ట్‌తో ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న కథనాన్ని 'సాక్షి' వెలుగులోకి తీసుకొచ్చింది.

### వాహన తనిఖీలు

**కాజీపేట:** కాజీపేట పట్టణంలో ట్రాఫిక్ పోలీసులు గురువారం వాహన తనిఖీలు చేశారు. ట్రాఫిక్ సీఐ సుజాత పర్యవేక్షణలో ప్రత్యేక వాహనాలను సిబ్బంది తనిఖీలు చేసి నిబంధనలు పాటించని వాహనదారులకు జరిమానాలు విధించారు. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లను మార్చి రహదారులపై వాహనదారులు, ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారిని అదుపులోకి తీసుకుని ఆ సైలెన్సర్లను తీయించి, మరోమారు ఇలా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి వదిలేశారు.

### ఓటరుగా నమోదు చేసుకోవాలి

**విద్యారణ్యపురి:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరుగా నమోదు చేసుకోవాలని హనుమకొండ నాయబ్ తహసీల్దార్ జయచందర్ సూచించారు. హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో గురువారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పట్టభద్రులు ఆన్‌లైన్‌లో లేదా ఆఫ్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని చెప్పారు.

### పీఆర్సీ బకాయిలు చెల్లించాలి

**న్యూశాయంపేట:** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన పీఆర్సీ బకాయిలు, డీఏ, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి బిల్లులు చెల్లించాలని తెలంగాణ మైనారిటీ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ (టీఎస్ మెసా) వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఏ.ఫారూఖ్ అహ్మద్ కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

# పంచాయతీల్లో స్పెషలాఫీసర్ల పాలన

- నేటి నుంచి అమల్లోకి..
- ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నతాధికారులు
- సర్పంచ్‌ల సేవలకు ఇక సెలవు



కమలాపూర్ మండలంలోని వంగపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం

**కమలాపూర్ :** గ్రామపంచాయతీల్లో స్పెషల్ ఆఫీసర్ల పాలన ప్రారంభం కానుంది. సర్పంచ్‌ల పదవీకాలం ఫిబ్రవరీ 1తో ముగిసిన నేపథ్యంలో గ్రామ పంచాయతీల్లో పరిపాలన కొనసాగించేందుకు ఉన్నతాధికారులు స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. ఈ మేరకు కమలాపూర్ మండలంలోని 24 గ్రామ పంచాయతీలకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ప్రత్యేకాధికారులను నియమించారు. అంబాల, గూనిపర్తి, శ్రీరాములపల్లి జీపీలకు లక్ష్మారెడ్డిని నియమించగా భీంపల్లి, పంగిడిపల్లికి శోభారాణి, దేశరాజుపల్లికి మధులిక, గోపాల్‌పూర్, ఉప్పల్‌కు ఎ.వేణు, గూడూరు, నేరెళ్ల, లక్ష్మీపూర్‌కు పి.మాధవి, గుండేడు, కన్నూరు, కొత్తపల్లికి ఇ.రాంకిషన్‌రాజు, కమలాపూర్, కానిపర్తి, శంభునిపల్లికి గుండె బాబు, శనిగరం, మాదన్నపేటకు కె.మధు, మర్రిపల్లి, ఉప్పులపల్లి, వంగపల్లికి జి.విమల, మర్రిపల్లిగూడెంకు ఎ.బాలకృష్ణ, వెంకటేశ్వర్లపల్లికి వి.విక్రమ్ నియమితులయ్యారు.

**వేలేరులో..**

**వేలేరు :** సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో మండలంలోని వివిధ గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు ఎంపీడీఓ లక్ష్మీప్రసన్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బండతండా, కమ్మరిపేట గ్రామాలకు పశువైద్యాధికారి రణధీర్‌రెడ్డి, గొల్లకిష్టంపల్లి, వేలేరుకు తహసీల్దార్ కోమి, మద్దెలగూడెం, పీచరకు ఎంపీడీఓ లక్ష్మీప్రసన్న, గుండ్లసాగర్, సోడాషపల్లికి డిప్యూటీ తహసీల్దార్ సూర్యప్రకాశ్, చింతలతండా, ఎర్రబెల్లికి ఎంపీఓ విమల, లోక్యతండా, మల్లికుదుర్లకు పీఆర్ ఏఈ శ్రీవాణిపవిత్ర, శాలపల్లికి పశువైద్యాధికారి స్రవంతి, కన్నారం ఇరిగేషన్ ఏఈఈ ముత్తిరామ్‌రెడ్డిను నియమితులైనట్లు తెలిపారు.

**ఆత్మకూరు :** గ్రామపంచాయతీలకు స్పెషలాఫీసర్లను నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ అయ్యాయని ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆత్మకూరు జీపీ స్పెషలాఫీసర్‌గా ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, పెద్దాపూర్‌కు ఎంపీఓ చేతన్‌కుమార్‌రెడ్డి, నీరుకుళ్లకు తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, పెంచికలపేటకు మండల పశువైద్యాధికారి డాక్టర్ ధర్మానాయక్, అగ్రంపహాడ్‌కు పీఆర్ ఏఈ లతా, అక్కంపేటకు ఇరిగేషన్ ఏఈ జ్యోతిరాణి, చౌళ్లపల్లికు ఏఓ యాదగిరి, గుడెప్పాడ్‌కు డిప్యూటీ తహసీల్దార్ సంగీత, హౌజుబుజుర్గుకు సూపరింటెండెంట్ వసంతరామ్, కామారంకు ఎంఆర్ఐ రవీందర్‌రావు, కటాక్షపూర్‌కు ఏఈఓ మానస, కొత్తగట్టుకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నసీమ్‌పర్వీన్, లింగమడుగుపల్లికు ఏఈఓ సౌమ్య, మల్కపేటకు ఏఈఓ ప్రదీప్, నాగయ్యపల్లికు ఐకేపీ ఏపీఎం లలితాదేవి, తిరుమలగిరికు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మావతిని నియమించారు.

**శాయంపేటలో..**

**శాయంపేట :** సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో పంచాయతీరాజ్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు మండలంలో స్పెషల్ ఆఫీసర్లు నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. అప్పయ్యపల్లి, గట్లకానిపర్తి, నరసింహులపల్లి, నేరేడుపల్లి, పత్తిపాక, గ్రామాలకు ఎంపిఓ రంజిత్‌కుమార్‌ను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు. ఆరెపల్లి, మైలారం, శాయంపేటకు తహసీల్దార్ సుభాషిణి, గంగిరేణిగూడెం, కొప్పుల, సాధోనిపల్లి, సూర్యనాయక్‌తండాకు నీటిపారుదల శాఖ ఏఈ నిశాంత్, హుస్సేన్‌పల్లి, ప్రగతిసింగారం, వసంతాపూర్‌కు డిప్యూటీ తహసీల్దార్ ప్రభావతి, గోవిందాపూర్‌కు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ, జోగంపల్లి, పెద్దకోడెపాకకు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అమృత్, కాట్రపల్లి, నూర్జహన్‌పల్లి, రాజుపల్లి గ్రామాలకు పశువైద్యాధికారి డాక్టర్ సునీల్, కొత్తగట్టుసింగారం, సూరంపేట, తహరాపూర్‌కు ఏఓ గంగాజమున నియమితులయ్యారు.

## ఆరు గ్యారంటీలపై అవగాహన అవసరం



పాటలు పాడుతున్న కళాకారులు

**దామెర :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు గురువారం సూచించారు. జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఆరు గ్యారంటీల పథకాలపై కళాకారులు కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, చేయూత, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలపై పాటలు పాడుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ డప్పు(వాంకుడోతు) రమేష్, కళాకారులు దార దేవేందర్, వెన్నెల శ్రీనాథ్, ఎస్‌కే. వాజిద్‌హుస్సేన్, వంగోస్ రవి, బూడిద సురేందర్, కొండ సారంగపాణి, ఇనుగుర్తి మధు, రజీయ, చైతన్య, రహీమ, దేవి, వేదవతి, సత్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సేవలను వినియోగించుకోవాలి



గ్రంథాలయాన్ని ప్రారంభిస్తున్న సుమలత, శశిజాదేవి

**ఆత్మకూరు :** గ్రంథాలయ సేవలను వినియోగించుకోవాలని ఎంపీపీ మార్క సుమలతరజనీకర్ అన్నారు. ప్రైవేటు భవనం నుంచి పాత వ్యవసాయ శాఖ కార్యాలయంలోకి మార్చిన గ్రంథాలయంను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పాఠకులు గ్రంథాలయ వనరులను ఉపయోగించుకోవాలన్నారు. నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు గ్రంథాలయం దోహదపడుతుందన్నారు. గ్రాంథాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. వివిధ రకాల పుస్తకాలతో పాటు న్యూస్ పేపర్లను చదవాలని, సమాజంలో జరుగుతున్న సంఘటనలు, అంశాలు, రాజకీయ పరిణామాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శశిజాదేవి, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ చేతన్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ పర్వతగిరి రాజు, కార్యదర్శి మేడ యాదగిరి, లైబ్రేరియన్ అనితతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర కీలకం



ఎల్కతుర్తి : రైతువేదికలో సర్పంచ్‌లను సన్మానిస్తున్న జెడ్పీ చైర్మన్, తదితరులు



ఆత్మకూరు : పంచాయతీ పాలకవర్గాన్ని సన్మానిస్తున్న ఎంపీపీ, తదితరులు

- జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్

**ఎల్కతుర్తి :** గ్రామాలు అభివృద్ధి చెందాయంటే సర్పంచ్‌లదే కీలక పాత్ర అని జెడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్‌కుమార్ అన్నారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగిసిన సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకొని, అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత సర్పంచ్‌లకే దక్కుతుందన్నారు. చేసిన పనులకు ఎంబీ రికార్డులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పదవులు శాశ్వతం కావని, పదవులు ఉన్నా లేకపోయిన అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు పొందాలని ఆయన ఆకాంక్షించారు. సర్పంచ్‌లకు రావల్సిన పెండింగ్ బిల్లులను త్వరగా ఇప్పించేందుకు తనవంతుగా కృషి చేయనున్నట్లు చెప్పారు. అనంతరం సర్పంచ్‌లకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, ఎంపీడీఓ తూర్పాటీ సునీత, ఎంపీఓ రవికుమార్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు, ఎంపీటీల ఫోరం అధ్యక్షుడు రాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుభాష్‌రెడ్డి, పీఆర్‌ఏఈ ప్రణవ్, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

**ఆత్మకూరులో..**

**ఆత్మకూరు :** గ్రామాభివృద్ధిలో జీపీ పాలకవర్గం అందించిన సేవలు మరువలేనివని ఎంపీపీ మార్క సుమలతరజనీకర్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం సర్పంచ్ పర్వతగిరి రాజుతో పాటు వార్డు సభ్యులు, కోఆప్షన్‌మెంబర్లను అధికారులతో కలిసి ఆమె సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జీపీ నిర్వహణలో, గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారంలో సర్పంచ్‌తో పాటు పాలకవర్గం అందించిన కృషి గొప్పదన్నారు. జాతీయ స్థాయిలో జీపీకి ఉత్తమ అవార్డు లభించడం హర్షించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీఓ చేతన్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ పర్వతగిరి రాజు, కార్యదర్శి మేడ యాదగిరి, వార్డుసభ్యులు జయశ్రీ, ప్రవీణ్‌రెడ్డి, సదయ్య, రవి, రాజేందర్, జమున, కోఆప్షన్ సభ్యులు శివప్రసాద్, రాజేష్‌కుమార్, సిబ్బంది రాంబాబు, కుమారస్వామి, అశోక్, ఉస్మాన్, సారంగం పాల్గొన్నారు.

## వైభవంగా సమతాదీక్ష ప్రారంభం



సమతాదీక్షలో కలశంతో భక్తులు

**ఆత్మకూరు :** మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో గురువారం త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్‌స్వామి ఆదేశాల మేరకు వికాసతరంగిణి మండల శాఖ, అక్కంపేట కోదండరామాలయం వికాసతరంగిణి ఆధ్వర్యంలో సమతాదీక్షను ప్రారంభించారు. భక్తులు శ్రీమతే రామానుజాయనమః మంత్రాన్ని జపిస్తూ బియ్యం ఏరి కలశంలో పోశారు. ఈ సందర్భంగా వికాసతరంగిణి చీఫ్ కోఆర్డినేటర్ టింగిలికారి సత్యనారాయణ మాట్లాడుతూ.. సమతాకుంభ్ కార్యక్రమంలో భాగంగా సమతాదీక్ష ఈనెల 27వ తేదీ వరకు కొనసాగనుందని తెలిపారు. ఈనెల 28వ తేదీన శంషాబాద్‌లోని దివ్యసాకేతంలో సమతామూర్తి రామానుజులకు బియ్యంతో అభిషేకం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి, నాగబండి శివప్రసాద్, పోలు రాజేష్‌కుమార్, వంగాల బుచ్చిరెడ్డి, మునుకుంట్ల సతీష్, వాసు, పాపని రవీందర్, విశేశ్వర్‌రెడ్డి, రేవూరి జైపాల్‌రెడ్డి, విజయ్, కుమార్, రవి, వెంకటయ్య, నారాయణతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- మండల విద్యాధికారి రాంకిషన్‌రాజు



స్టడీ మెటీరియల్‌ను అందజేస్తున్న ఎంఈఓ

**కమలాపూర్ :** త్వరలో జరగనున్న పదోతరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల విద్యాధికారి రాంకిషన్‌రాజు సూచించారు. మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హెల్పింగ్‌హార్ట్ ఫౌండేషన్, సిన్సినాటి ఫ్రెండ్స్ గ్రూప్ హైదరాబాద్ ఆధ్వర్యంలో గురువారం వీజీఎస్ స్టడీ మెటీరియళ్లు, పెన్నులు, బిస్కెట్లను ఎంఈఓ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. స్టడీ మెటీరియళ్లను ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ప్రతిరోజు చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. హెల్పింగ్ హార్ట్ ఫౌండేషన్, సిన్సినాటి ఫ్రెండ్స్ గ్రూప్ ఫౌండర్ రామకృష్ణకు అభినందిస్తున్నట్లు తెలిపారు. మండల నోడల్ అధికారి శ్రీధర్, హెచ్ఎంలు రంగనాథ్, రాజమల్లయ్య, పీడబ్ల్యూసీ పవన్ కుమార్, ఆర్‌యూపీపీ రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్లా, ఉపాధ్యాయులు దయాకర్‌రెడ్డి, ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు, సీఆర్పీలు సుభాష్, శ్రీనివాస్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ నాగేంద్ర పాల్గొన్నారు.

### విద్యుత్ సరఫరాకు అంతరాయం

**కమలాపూర్ :** మండలంలోని శనిగరం, గూనిపర్తి 33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ల పరిధిలోతో పాటు ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని ఏఈలు రాములు, సంపత్‌రెడ్డి తెలిపారు. చెట్ల కొమ్మలు తొలిగించే దృష్ట్యా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు.

## ప్రకృతివనం క్లీన్ అండ్ గ్రీన్

సాక్షి ఎఫెక్ట్..



**శాయంపేట :** మండల కేంద్రంలోని పల్లెప్రకృతి వనాన్ని గ్రామపంచాయతీ అధికారులు శుభ్రం చేశారు. నీరు లేక ఎండిపోతున్న మొక్కలు, చిగురిస్తున్న పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో ప్రకృతివనం కంపుకొడుతుండగా జనవరి 24వ తేదీన 'కళ తప్పిన ప్రకృతి వనం'శీర్షికన సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ గురువారం పల్లెప్రకృతి వనాన్ని పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయించి మొక్కలకు నీరు పట్టించారు.

## నర్సింగ్ నియామకాలతో మెరుగైన వైద్య సేవలు



మాట్లాడుతున్న ఆకుల రాజేందర్

**హన్మకొండ అర్బన్ :** ఆరోగ్యశాఖ ద్వారా చేపట్టిన 6,956 నర్సింగ్ పోస్టుల నియామకాలతో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. నగరంలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం నిర్వహించిన టీఎన్జీవోస్ ఐనవోలు యూనిట్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే స్టాఫ్ నర్సుల పోస్టులు భర్తీ చేసి నియామకపత్రాలను సీఎం రేవంత్‌రెడ్డి అందించి వారి కుటుంబాల్లో సంతోషం వెల్లివిరిసేలా చేశారని కొనియాడారు. ఉద్యోగాలు పొందిన వారు సక్రమంగా విధులు నిర్వహించాలని అన్నారు. అనంతరం ఐనవోలు మండలంలో పనిచేస్తున్న పంచాయతీ సెక్రటరీలకు టీఎన్జీవోస్ యూనియన్ సభ్యత్వాన్ని అందజేశారు. టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, ఐనవోలు ఎంపీడీఓ రఘుపతిరెడ్డి, కేంద్ర సంఘం నాయకులు శ్యామ్ సుందర్, భూక్య రామునాయక్, లక్ష్మీప్రసాద్, పంచాయతీ సెక్రటరీ ఫోరం అధ్యక్షుడు అశోక్, ఐనవోలు యూనిట్ కార్యదర్శి నవీన్, పంచాయతీ సెక్రటరీ వెంకన్న, రఫీ, రఘురాం, రాజ్‌కుమార్, కిశోర్, దీపిక, నాయకులు సురేష్, సలీం, రాజమౌళి, రాజేష్‌ఖన్నా, రాజీవ్, భరత్, అనూప్ పాల్గొన్నారు.

## అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి



దామెర : ఫారాన్ని అందజేస్తున్న రాజిరెడ్డి



ధర్మసాగర్ : ఫారాలను పంపిణీ చేసిన నాయకులు

**దామెర:** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ఉపాధ్యాయులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని పీఆర్టీయూ (టీఎస్) మండల అధ్యక్షుడు డాక్టర్ చల్లా రాజిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు ఓటరు నమోదు ఫారం18 పత్రాన్ని పలు పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఓటరు నమోదు ఈనెల 6న చివరి తేదీగా నిర్ణయించారని చెప్పారు. ప్రతి ఉపాధ్యాయుడు ఓటరుగా నమోదు చేసుకొని ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి శరత్‌కుమార్, రాష్ట్ర నాయకులు సుధాకర్‌రెడ్డి, నర్సింగరావు, సోమన్న, జనార్ధన్, భగవాన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అశోక్ ఊరుగొండ పీఎస్ హెచ్ఎం రమాదేవి, విజయలక్ష్మి, సమత, మల్లయ్య పాల్గొన్నారు.

**ధర్మసాగర్‌లో..**

**ధర్మసాగర్ :** ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని పీఆర్టీయూ (టీఎస్) మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా మండలంలోని జెడ్పీహెచ్ఎస్, పీఎస్ పాఠశాలల్లో గురువారం ఫామ్ 18 పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులతో పాటు ప్రతీ ఒక్క పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకుని ఓటహక్కును వినియోగించుకోవాలని అభ్యర్థించారు. దానికి సంబంధించిన పూర్తి సమాచారం పీఆర్‌టీయూ (టీఎస్) వాట్సాప్ గ్రూప్‌లో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి జాన్‌సింగ్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహాసభలను జయప్రదం చేయాలి



దామెర : వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు



**దామెర :** టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహాసభకు సంబంధించిన వాల్‌పేపర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. ఈనెల 11, 12వ తేదీల్లో ఖమ్మంలో జరిగే మహాసభలకు ఉపాధ్యాయులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేష్, జిల్లా బాధ్యుడు సత్తార్, ఉపాధ్యాయులు శ్రీలత, సుజన, కమలాకర్, రాజు పాల్గొన్నారు.

**వేలేరులో..**

**వేలేరు :** ఈనెల 11, 12వ తేదీల్లో ఖమ్మంలో జరిగే టీపీటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక ద్వితీయ మహాసభలకు ఉపాధ్యాయులు, మేధావులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నెబోయిన తిరుపతి కోరారు. గురువారం వేలేరు మండలంలోని కేజీబీవీ ,ప్రభుత్వ పాఠశాలల్లో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అంతరాలు లేని విద్యాను పొందడం ప్రజల హక్కు, ప్రభుత్వ బాధ్యత అనే అంశంతో కామన్ స్కూల్ విద్యా విధానాన్ని వేంటనే ప్రవేశపెట్టాలనే డిమాండ్‌తో మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు సదయ్య, నాయకులు హరిలాల్, ఉపాధ్యాయులు వీరయ్య, లీలారాణి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలి



భూమిపూజ చేస్తున్న నాయకులు

**ధర్మసాగర్ :** మహనీయులను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంపీపీ సోమక్క అన్నారు. మండలంలోని తాటికాయల గ్రామంలో సదాజ్యోతి యూత్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఏర్పాటుకు గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామస్తులందరి సహకారంతో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. అంబేడ్కర్ అందరివాడని, అతని అడుగుజాడలో ప్రతిఒక్కరూ నడవాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెసరు రమేష్ 50వేల విరాళం ప్రకటించారు. మహనీయుల విగ్రహాల ఏర్పాటులో తనవంతుగా సాయం అందిస్తున్నట్లు తెలిపారు. రాబోవు తరానికి మహనీయుల చరిత్రను అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెసరు రమేష్, ఉప సర్పంచ్ బొల్లెపాక అన్నపూర్ణ, యూత్ అధ్యక్షుడు రవి, నర్సయ్య, బొందయ్య, యాదగిరి, వెంకన్న, రాజయ్య, నారాయణ, వెంకటస్వామి, రాజేష్, సంపత్, ప్రభాకర్, రాజు, అశోక్, రమేష్, కులసంఘాల నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### వన్యప్రాణులను వేటాడొద్దు

**శాయంపేట :** ప్రకృతిలో స్వేచ్ఛగా తిరిగే వన్యప్రాణులను వేటాడితే అటవీ శాఖ అధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని ఓరుగల్లు వైల్డ్‌లైఫ్ సొసైటీ సభ్యుడు మారపల్లి సునీల్ అన్నారు. మండలంలోని పత్తిపాక మొగుళ్లచెరువు కట్టపై గురువారం ఆంధ్ర ప్రాంతానికి చెందిన గణేష్ కొంగలను వేటాడుతుండగా సునీల్ అడ్డుకొని అతనికి కౌన్సిలింగ్ ఇచ్చారు. వన్య ప్రాణులను వేటాడితే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.